V.V.GIRI GOVT. KALASALA
DUMPAGADAPA, W.G.Dist., (via) AKIVIDU - 534 235
Accredited by NAAC @ B+
College Code : AKNU323
Dr. K. SUJATHA, M.Sc., Ph.D.,
PRINCIPAL
Cell : 9440230091
E-mail : gdcdumpagadapa.jkc@gmail.com
Website : www.dumpagadapa.ac.in

# తెలుగు విభాగం

## అభ్యసన ఫలితాలు – 2025-26

### SEMESTER-I

### COURSE 1: సాహితీ వసంతం

### అభ్యసన ఫలితాలు

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. తెలుగు సాహిత్యం యొక్క ప్రాచీనతను, విశిష్టతను గుర్తిస్తారు. తిక్కన కాలంనాటి భాషాసంస్కృతులను, ఇతిహాసకాలం నాటి రాచరిక విషయాలపట్ల పరిజ్ఞానాన్ని సంపాదించగలరు.

2. శతకసాహిత్యంలో కనిపించే నైతిక విలువలనూ, సార్వకాలిక సామాజిక, మానవీయ విలువలనూ గ్రహిస్తారు.

3. జాషువ రచనారీతినీ, ఆధునికసాహిత్యంలో పద్యరచనా శిల్పాన్ని, సమాజంలో పేద-ధనిక వ్యత్యాసాల విషయంలో కవి సునిశిత పరిశీలనా నైపుణ్యాన్ని గమనించగలరు.

4. వచన కవిత్వంలో ఆధునిక కవుల అభివ్యక్తి వైవిధ్యాన్ని, ఆలోచింపజేసే సమకాలీన జీవన ఇతివృత్తాలనూ తెలుసుకుంటారు.

5. నిరుపేదల జీవన పోరాటాలను, వ్యవస్థలలో వివిధ పదవులలో ఉన్నవారికి ఉండవలసిన సామాజిక బాధ్యత, సేవాదృక్పథం, మానవీయ విలువల అవసరాన్ని గ్రహిస్తారు.

6. ప్రాచీన కావ్యభాషలోని వ్యాకరణాంశాలను అధ్యయనం చేయడం ద్వారా భాషాసామర్థ్యాలను పెంపొందించుకుంటారు

SEMESTER-II

COURSE 2: సాహితీ కుసుమాలు

<u>అభ్యసన ఫలితాలు</u>

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. భక్తితత్త్వాన్ని తెలుసుకుంటారు. పోతన రచనాశైలిని, తెలుగుభాషాభివ్యక్తి సౌందర్యాన్నీ అవగతం చేసుకుంటారు.

2. తెలుగు కావ్యప్రక్రియా సౌందర్యాన్నీ, కంకంటి పాపరాజు కవితావైశిష్ట్యాన్నీ, రామాయణకావ్యంలోని కరుణరసాత్మక సన్నివేశ చిత్రణను అర్థం చేసుకుంటారు.

3. ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుంటారు. జీవకారుణ్యభావనలను గ్రహిస్తారు.

4. విద్యావ్యవస్థలో ఎదురయ్యే సవాళ్ళను, మార్పులను, విద్యార్థుల వ్యక్తిగత వైవిధ్యాలనూ తెలుసుకుంటారు.

5. తెలుగువారి తరతరాల జానపద కళారూపాల ప్రాధాన్యాన్ని తెలుసుకుంటారు.

6. తెలుగులో ప్రసిద్ధమైన ఛందస్సు, అలంకారాల విశేషాలు తెలుసుకుంటారు

SEMESTER-III

COURSE 3: సృజనాత్మక రచన

## అభ్యసన ఫలితాలు

ఈ కోర్సు విజయవంతంగా ముగించాక, విద్యార్థులు క్రింది అభ్యసన ఫలితాలను పొందగలరు.

1. తెలుగు సాహిత్య అభ్యసన ద్వారా నేర్చుకున్న నైపుణ్యాలను, సృజనాత్మక నైపుణ్యాలుగా మార్చుకోగలరు. విద్యార్థులు భాషాతత్వాన్ని, భాష యొక్క ఆవశ్యకతను, భాష యొక్క ప్రాధాన్యాన్ని గుర్తిస్తారు. మనిషి వ్యక్తిగత జీవనానికి, సామాజిక వ్యవస్థ పటిష్టతకు భాష ప్రధానమని తెలుసుకుంటారు. తెలుగుభాషలోని కీలకాంశమైన, వాక్యాల ప్రాధాన్యాన్ని గుర్తిస్తూ వాగ్రూప, లిఖితరూప వ్యక్తీకరణ ద్వారా భాషానైపుణ్యాలను మెరుగుపరచుకోగలరు.

2. స్వీయ కవిత్వం (పద్యం, వచనం), కథలు రచించగలరు

3. సృజన రంగం, ప్రసార మాధ్యమ రంగాల్లో ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోగలరు.

4. భాషానైపుణ్యాలను అలవరచుకోవడంతోపాటు వినియోగించడం నేర్చుకుంటారు. భాషణానైపుణ్యాలను సృజనాత్మక రూపంలో వ్యక్తీకరించగలరు. మంచి వ్యాస రచనా నైపుణ్యాలను పెంపొందించుకోగలరు.

5. సాంకేతికత రంగంలో తెలుగు ప్రాధాన్యత గురించి అవగాహన పొందగలరు.

K. Sujatha

PRINCIPAL
V.V. Giri Government Kalasala
DUMPAGADAPA